ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 13: బీఆ రఎస్ బీఫామ్‌పై గెలిచి కాంగ్రెస్ చంకలో చేరిన అరికెపూడి గాంధీ రెండు నాల్కల ధోరణితో అటు బీఆ రఎస్‌లో, ఇటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, ఆయన బీఆర్ఎ స్‌లో ఉన్నట్టా ? లేక కాంగ్రెస్‌లో ఉన్నట్టా ? అనేది స్పష్టం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. పదవీ వ్యామోహం, అక్రమ ఆస్తులను రక్షించుకునేం దుకు కాంగ్రెస్ పార్టీలో చేరి రేవంత్ రెడ్డితో చెట్టాపట్టాలేసుకొని తిరు గుతూ చివరకు పీఏసీ చైర్మన్ పదవి పొందిన అరికపూడి గాంధీ రాష్ట్రంలో విద్వే షాలు రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. తెలంగాణ ఇమేజ్‌ను డ్యామే జ్ చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

ప్రజాపాలనా.. పోలీసుల పాలనా ?

నంగునూరులో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నంగునూరు, సెప్టెంబర్ 13 : రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందా.. లేక పోలీస్ పాలన నడుస్తుందా.. అని బీఆర్‌ఎస్ మండ ల నాయకులు మండిపడ్డారు. హైదరాబా ద్‌లో జరిగిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావుల అక్రమ అరెస్టులపై శుక్ర వారం నంగునూరు మండల కేంద్రంలో బీఆ రఎస్ మండలాధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నాయ కుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, నాయకులు వేములు వెంకట్‌రెడ్డి, దువ్వల మల్లయ్య, సోమిరెడ్డి, సారయ్య, కోల రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో..

జగదేవపూర్,సెప్టెంబర్ 13 : తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం దాడుల సంస్కృ తికి డైవర్ట్ పాలిట్రిక్స్‌కి తెరలేపుతున్నదని కాని అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని బీఆ రఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షు రాలు కొత్త కవిత అన్నారు. మండల కేంద్రం లో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాయకుల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నా రని త్వరలోనే వారికి తగిన గుణ పాఠం చెప్ప నున్నారని అన్నారు.

హరీశ్‌రావు గృహనిర్బంధాన్ని ఖండిస్తున్నాం..

సిద్దిపేట,సెప్టెంబర్ 13 : మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు గృహ నిర్బంధాన్ని బీఆర్‌ఎస్వీ పక్షాన తాము తీవ్రం గా ఖండిస్తున్నట్లు బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు కంకటి నవీన్‌గౌడ్ తెలిపారు. పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు గుజ్జరాజు, మధు కమాల్ యా దవ్, కామ శ్రీనుతో కలిసి మాట్లాడారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసు పహారా

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హౌజ్ అరెస్టు

చేర్యాల, సెప్టెంబర్ 13 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని నందినగ ర్‌లో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఎమ్మె ల్యే పల్లా ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండేందుకు భారీగా పోలీసులు ఆయన ఇంటి వద్ద అర్ధరాత్రి నుంచే గస్తీ ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా పోలీసుల హౌజ్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి తోడుగా పార్టీ మారిన ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామాలు చేయాలని, కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయడం కాదని వెం టనే వారిని జైలుకు పంపించాలని డి మాండ్ చేశారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 13 : ఆప దలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి స్నేహి తులు ఆర్థిక సాయం అందించి చేయూతగా నిలిచారు. 1987-88 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పామెర రవీందర్ భార్య ఇటీవల మృతిచెందింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆకుటుంబానికి తోటి స్నేహితులు రూ. 37, 500 ఆర్థిక సాయాన్ని శుక్రవారం రవీంద ర్‌కు అందజేశారు. మాజీ ఎంపీపీ ఆకుల వెం కట్, స్నేహితులు వడ్డేపల్లి వెంకట రమణ, అయిత శ్రీధర్, గురాల సంజీవరెడ్డి, పచ్చి మట్ల రవీందర్ ఉన్నారు.

వరద బాధితులకు విద్యార్థుల సాయం

గజ్వేల్, సెప్టెంబర్ 13: వరద బాధితుల సహాయార్థం సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం రూ.1,31,000 నగదు, 42 క్వింటాళ్ల బియ్యం, 90 బ్యాగుల దుస్తులు, సబ్బులు, చింతపండు, అల్లం, పప్పులు, మంచినీటి బాటిల్స్, బిస్కెట్స్ తదితర వస్తు లను సమకూర్చారు. వీటిని ఈ నెల 18న డీసీఎంలో ఖమ్మంలోని పునరావాస కేంద్రా నికి పంపిస్తామని కరస్పాండెంట్ ఇన్నారెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 13 : మండల పరిధిలోని పొన్నాల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు శుక్ర వారం సిద్దిపేట పట్టణానికి చెందిన వ్యాపార వేత్త వీరమల్లు లక్ష్మీరాజేశం స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం చాలా సంతోషమన్నారు. ఉపాధ్యా యులు వేణుగోపాల్‌చారి, సౌజన్య, సుధా, శ్రీవిద్య, జీ.స్వప్న, ఆర్.స్వప్న, వీరమల్లు లక్ష్మీరాజేశం కుమారులు కాశీనాథ్, కోటేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణ నిరాశ్రయుల కేంద్రం సందర్శన

సిద్దిపేట, సెప్టెంబర్ 13 : పట్టణ నిరాశ్ర యుల కేంద్రం నిర్వహణ మరింత సమర్థవం తంగా చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రి త్‌కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్ట ణంలోని మణికంఠనగర్‌లోని పట్టణ నిరాశ్ర యులు కేంద్రాన్ని పరిశీలించారు. పుట్‌పా త్‌పై సామగ్రిని ఉంచకూడదన్నారు. వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని టీఎంసీ సాయికృష్ణను ఆదేశించారు.

పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడుతున్న కమిషనర్

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కుకునూరుపల్లి విద్యార్థులు

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 13: హనుమకొండలో సెప్టెంబర్ 14,15 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 15 సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు కుకునూ రుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్.శ్రావణ్, ఎండీ జీషన్‌అలీ ఎంపికై నట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు బచ్చలి సత్తయ్య, ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. పీఎన్‌ఆర్‌ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

సైబర్ నేరస్తుడు అరెస్టు

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 13 : మాయమాటలతో బ్యాంకు మేనేజర్ నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు కాజేసిన సైబర్ నేర స్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో ఓ బ్యాంకులో మేనేజరుగా పని చేసే వ్యక్తి వాట్సాప్‌కు కొన్ని రోజుల కింద గుర్తు తెలి యని వ్యక్తి ఓ లింక్ పంపాడు. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ మొత్తం లో లాభాలు వస్తాయని బ్యాంకు మేనేజ రును నమ్మించాడు. సైబరు నేరస్తుడి మాట లు నమ్మిన బ్యాంకు మేనేజరు ఆ లింక్ ద్వారా ఆన్‌లైన్ గూగుల్ పే, ఫోన్ పే, నెట్ బ్యాంకింగ్‌లో గత 25 రోజుల్లో పలు విడత లుగా రూ. 80 లక్షలు పంపించాడు. తర్వాత ఆ నంబరుకు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ రావ డంతో అనుమానంతో బాధితుడు జాతీయ హెల్ప్‌లైన్ నంబర్1930కు ఫిర్యాదుచేసి సైబరు క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీ సులు టెక్నాలజీ సాయంతో నిందితుడిని గుర్తించి ఏపీలోని అనకాపల్లి జిల్లాకు చెందిన భీమిశెట్టి మెంకట్రావ్ హైదరాబాద్ మాదా పూర్ హైటెక్ సిటీ ప్రాంతంలో పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. బాధి తుడు పంపిన ఖాతాలో ఉన్న రూ.20 లక్షలు రికవరీ చేసి బాధితుడికి అందజేసినట్లు పోలీ సులు తెలిపారు. నిందితుడి నుంచి రూ.50 వేల నగదు, సెల్‌ఫోన్, రెండు బ్యాంకులకు చెం దిన చెక్ బుక్‌లను స్వాధీనం చేసునట్లు ఏసీపీ తెలిపారు.

తొగుట పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టయిన బీఆర్‌ఎస్ నాయకులు

చేర్యాల : చేర్యాల పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిరుదొడ్డి : మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయల నినాదాలు

రాయపోల్ పోలీస్‌స్టేషన్ ఎదుట నరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

వర్గల్ : ముందస్తు అరెస్టు లో భాగంగా బేగంపేట పోలీస్‌స్టేషన్ కు తరలించిన బీఆర్‌ఎస్ నాయకులు

గులాబీ శ్రేణుల నిర్బంధం

నిరంకుశ పాలనకు నిదర్శనం

దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

అక్రమ అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యక ర్తలు హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు రౌడీలుగా మారి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శుక్రవారం పలువురు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. పలు పోలీ స్‌స్టేషన్ల ఎదుట బీఆర్‌ఎస్ నేతలు నిరసన తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిమీద దాడి చేయడం అమానుష చర్యగా భావించి, పరామర్శించడానికి వెళ్లి న మాజీమంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మె ల్యేలను, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు, గృహని ర్బంధం చేయడంపై నేతలు తీవ్రంగా మండిపడ్డారు.

-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, సెప్టెంబర్13

కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

జగదేవపూర్ : ముందస్తు బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు

కోహెడ : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మర్కూక్: ఎర్రవల్లి లో బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

బెజ్జంకి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు

సిద్దిపేట : రూరల్ పోలీస్ స్టేషన్‌లో నారాయణరావుపేట బీఆర్‌ఎస్ మండల నాయకులు

సిద్దిపేట : చిన్నకోడూరు పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

మిరుదొడ్డి: భూంపల్లి పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 13 : రజాకార్లకు ఎదురొడ్డి నిలిచిన బైరాన్‌పల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో అమ రులైన 11 మంది అమరవీరులకు గ్రామం లోని చారిత్రాత్మక బురుజు వద్ద ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 76వ సంస్మరణ దినోత్సవాలు జరుపుతు న్నట్లు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు అందె అశోక్, జిల్లా కౌన్సిల సభ్యుడు ఈరి భూమయ్య, మద్దూరు మండ ల కార్య దర్శి జంగిలి యాదగిరి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జనగామ జిల్లా కన్వీనర్ పాకాల

బైరాన్‌పల్లి బురుజు వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

వెంకన్న, నాయకులు ఆరె సాయిలు, జెర్రిపో తుల జనార్దన్, పొన్నబోయిన మమత, రామగళ్ల నరేశ్, కుడిక్యాల బాలమోహన్ తది తరులు పాల్గొన్నారు.

సీతారాం మృతి బహుజనులకు తీరనిలోటు

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 13 : కామ్రేడ్ ఏచూరి సీతారాం మృతి బహుజనులకు తీరని లోటని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కిం గ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు దళిత బహుజను లకు అండగా ఉన్నారన్నారు. సీతారాం ఏచూ రి పీడిత ప్రజల గొంతుకగా నిలిచారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి, సెప్టెంబర్ 13 : భారత దేశం బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన యోధుడు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరిని కోల్పో యిందని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. రుద్రారంలో సం తాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

చేర్యాలలో..

చేర్యాల, సెప్టెంబర్ 13 : సైద్ధాంతిక, నిబ ద్ధతగల గొప్ప నేత సీతారాం ఏచూరి మృతి సీపీఎం పార్టీకే కాకుండా యావత్ దేశానికి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆము దాల మల్లారెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీ ఎం కార్యాలయంలో నాయకుడు నక్కల యాదవరెడ్డి అధ్యక్షతన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

చేర్యాలలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 13: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరని లోటని సీపీ ఎం కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య అన్నారు. కొం డపాక మండ లంలోని వెలికట్ట చౌరస్తా వద్ద సీతారాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.

కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలి

సిద్దిపేట,సెప్టెంబర్ 13 : ఎస్సీ ఎస్టీ వర్గీక రణ అమలుకు ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీవర్గీకరణ పోరాట సమితి కో-కన్వీనర్ గ్యాదరి రామస్వామి డిమాండ్ చేశారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు మల్లేశం, రవీంద్ర, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ కమిటీ జీవో కాపీల దహనం

సిద్దిపేట,సెప్టెంబర్ 13 : వర్గీకరణ అమలు కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృ త్వంలో వేసిన కమిటీని వెంటనే ఉపసంహ రించుకోవాలని ఎస్సీ వర్గీకరణ కో-కన్వీనర్ జంజీరపు ఎల్లేశ్, బొమ్మల విజయ్, గ్యాదరి మల్లేశం అన్నారు. శుక్రవారం సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద మంత్రుల కమిటీ నియామా కాన్ని నిరసిస్తూ, వర్గీకరణ అమలు కోసం వేసిన మంత్రుల కమిటి నియామక జీవో కాపీలను దహనం చేశారు. నాయకులు విజ య్, వెంకటయ్య, మధు, ఎల్లేశ్, అజ య్, శేఖర్, నరసింహులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), సెప్టెం బర్ 13 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభు త్వం వేసిన ఉత్తమ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంవరించుకోవాలని ఎస్సీ వర్గీక రణ పోరాట సమితి జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు రాజేశ్వర్, సిద్ది రాములు, సురేశ్, భాస్కర్, స్వామి, రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదు

బెజ్జంకి, సెప్టెంబర్ 13 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదని డీఈవో శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుం డారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చెలుకల తిరుపతిరెడ్డి ఉద్యోగ విరమణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తిరుపతిరెడ్డి, స బిత దంపతులను ఆయన శాలువాతో సత్కరించారు. ఎంఈవో పావని, ఎంఎవో మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు నాగ మణి, ఉద్యోగుల సంఘం పాల్గొన్నారు.

తిరుపతిరెడ్డి దంపతులను సత్కరిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతకు సన్మానం

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 13 : రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత డాక్టర్ మధుసూదన్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. మధు సూదన్‌కు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్ర మంలో విష్ణువర్ధన్‌రెడ్డి, వేణుగోపాల్, భ వానీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 13 : మహి ళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సిద్ది పేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఆకాంక్షించారు. కోర్టు ఆవరణలో ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించుటకు తీసుకువచ్చిన మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు స్థలాన్ని శుక్రవారం పరి శీలించారు. మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్,సాయికృష్ణ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల, సెప్టెంబర్ 13 : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించా లని కోరుతూ ప్రెస్ అకాడమీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు విరాహత్ అలీని చేర్యాల డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా జర్న లిస్టులు హైదరాబాద్‌లో శుక్రవారం కలి శారు. ఈ సందర్భంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి మెమోంటోతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. డివిజన్, మండల స్థాయి జర్నలిస్టులకు హెల్త్ కార్డు లు కార్పొరేట్ దవాఖానల్లో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా ఉపా ధ్యక్షుడు మంతెన చంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కడ్డూరి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేణికుంట నవీన్, కోశాధికారి మలిపెద్ది బాల్‌లింగం, సభ్యులు బేజాడి అంజిరెడ్డి, కర్క చంద్రారెడ్డి, అశోక్‌రాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో కూలీ ఆత్మహత్య

దుబ్బాక, సెప్టెంబర్ 13 : అప్పుల బాధ తో ఓకూలీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. వివరాలోకి వెళితే.. దుబ్బాక డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివసిస్తున్న మర్కంటి నరేశ్ (30) పట్టణంలో హమాలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. కుటుంబ అవసరాలకు నరేశ్ తెలిసినవారి వద్ద అప్పులు చేశాడు. ఈ క్ర మంలో నరేశ్‌కు అప్పులిచ్చినవారు డబ్బు లు అడగడంతో మానసికంగా కలత చెందాడు. గురువారం అర్ధరాత్రి సమయం లో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి, మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం దుబ్బాక సర్కారు దవా ఖానకు తరలించినట్లు దుబ్బాక ఎస్సై గంగ రాజు తెలిపారు.

బస్సులో మంటలు.. తప్పిన ప్రమాదం

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 13 : కరీంనగర్ డిపోకు చెందిన బస్సు శుక్రవారం కరీంనగర్ నుంచి హైదరాబా ద్‌కు వెళ్తున్న క్రమంలో కుకునూరుపల్లి మండల పరిధిలోని మెదినీపూర్ బస్సు స్టేజ్ సమీపంలో బస్సు ఇంజన్‌లో అకస్మా త్తుగా పొగలు, మంటలు వచ్చాయి. వెంట నే సమాచారం అందుకున్న కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని ప్రయాణికులను బస్సు లో నుంచి దింపివేసి సిబ్బందితో కలిసి మంటలు ఆర్పారు. దీంతో ప్రయాణికులు, స్థానికులు ఊపిరిపిల్చుకున్నారు. కుకునూ రుపల్లి ఎస్సై శ్రీనివాస్, సిబ్బందిని కమిష నర్ అనురాధ, ప్రయాణికులు అభినం దించారు.

బహుమతులు అందజేత

తొగుట, సెప్టెంబర్ 13 : మండల పరి ధిలోని గల గుడికందులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు లు అంజిరెడ్డి మాట్లాడుతూ దేశ సమైక్యతను సమగ్రతకు హిందీ భాష ఎంతగానో తోడ్ప డుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు హిందీ భాషలో క్విజ్ వ్యాసరచన, ఉప న్యాస కవితల పద్యాలు, చిత్రలేఖన పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు వేణుమా ధన్, కనకరాములు, భాస్కర్‌రెడ్డి, అనసు య, రజియా సూల్తానా, లావణ్య విద్యా ర్థులు పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్13 : మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వ ర్యంలో హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వ హించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రో గ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ అధ్యాపకులు శ్రీనివాసరాజు, అమరేందర్, యాదగిరి, మా లు, నవీన్, బాల సిద్ధయ్య, స్వాతి, విద్యార్థులు పా ల్గొన్నారు.

బీడీ కంపెనీని తరలించొద్దు

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 13 : భాషా బీడీ కంపెనీని సిద్దిపేట నుంచి తరలించొ ద్దని హెచ్ఎంఎస్ జిల్లా బీడీ కార్మిక సం ఘం అధ్యక్షుడు ఇదారి మల్లేశం అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఏసీఎల్ కార్యాల యంలో శుక్రవారం వినతి పత్రాన్ని అంద జేశారు. కార్మిక సంఘం నాయకులు మ ధు, ఇదారి లక్ష్మణ్ తదితరలు ఉన్నారు.

ఇసుక అక్రమ వాహనం పట్టివేత

కోహెడ సెప్టెంబర్ 13 : కోహెడ మం డలం తంగళ్లపల్లి గ్రామ పిల్లివాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా బొలెరో వాహనంలో ఇసుక తరలిస్తుండగా, శుక్ర వారం కోహెడ ఎస్సై అభిలాష్ పట్టుకున్నా రు. తంగళ్లపల్లికి చెందిన ఎడవెల్లి పరుశరా ములు వాహనంగా గుర్తించారు. కేసు నమోదు చేసి వాహనాన్ని తహసీల్దార్‌కు అప్పగించారు.

ఎస్జీటీల సమస్యలు పరిష్కారించాలి

గజ్వేల్, సెప్టెంబర్ 13 : ప్రభుత్వం ఎస్జీటీ ఉపాధ్యాయులకు పీఎస్ హెచ్ఎంగా ప్రమో షన్లు కల్పించి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీ అహ్మద్, రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ కోరారు. శుక్రవారం మం డల పరిధిలోని పిడిచెడ్ పాఠశాలను సంద ర్శించిన సందర్భంగా మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వెంకట కిరణ్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, వెంకటేశం, రవీం దర్, మహబూబ్ పాషా పాల్గొన్నారు.